www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 5 డిసెంబర్ 2022
5
తూర్పుగోదావరి



ఆశాల మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు విజయనగరం జిల్లాలో 12, 13వ తేదీల్లో నిర్వహిస్తున్న నేపథ్యంలో నగరంలో ఆదివారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు కె.అన్నామణి, ఎం.వెంకటలక్ష్మి, కె.పోసమ్మ మాట్లాడారు. ఈ మహాసభల్లో భవిష్యత్తు కర్తవ్యాలు అమలుపై చర్చిస్తారని తెలిపారు. 12వ తేదీన బహిరంగ సభ ర్యాలీలో ఎక్కువ సంఖ్యలో వర్కర్లు పాల్గొనాలని కోరారు.

నీట్‌గా నిలువు దోపిడీ

- నీట్, జెఇఇ పేరుతో అక్రమాలు
- ఇంటర్ విద్యార్థులే లక్ష్యం
- ఉదాసీనంగా బోర్డు అధికారులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

కార్పొరేట్ కళాశాలలు, కోచింగ్ సెంటర్లు ప్రభుత్వ నిబంధనలకు తిలోదకాలిస్తున్నాయి. ఇంటర్మీడియెట్ విద్యార్థులే లక్ష్యంగా అడ్డగోలు దోపిడీకి తెరలేపుతున్నాయి. తల్లిదండ్రులను మభ్యపెట్టి ఒక్కొక్క విద్యార్థి నుంచి రూ.1 లక్ష నుంచి రూ.1.50 లక్షల వరకూ వసూలు చేస్తున్నాయి. నీట్, జెఇఇ మెయిన్స్, అడ్వాన్స్‌డ్ ప్రవేశ పరీక్షల కోసం ఏటా రూ.100 కోట్లు వ్యాపారం జరుగుతోంది. అధిక శాతం కేంద్రాలకు ఎటువంటి అనుమతులు లేవని తెలుస్తోంది. నీట్, జెఇఇ మెయిన్స్, అడ్వాన్స్‌డ్ ప్రవేశ పరీక్షలకు శిక్షణ ఇచ్చే ప్రైవేట్ కోచింగ్ కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వ అనుమతులు లేకుండానే శిక్షణ సంస్థలను పెట్టి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి రూ.లక్షల్లో దోచుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అనధికార కోచింగ్ సెంటర్లను కట్టడి చేయడంలో అధికారులు చతికిలబడుతున్నారు. నగరంలోనే ఏటా ఐదు వేల మందికి పైగా వివిధ కేంద్రాల్లో శిక్షణ తీసుకుంటున్నారని సమాచారం. ఒక్కో విద్యార్థికి రూ.2 లక్షల చొప్పున ఫీజుల రూపంలో వసూలు చేస్తున్నారు. ప్రతి సంవత్సరం రూ.100 కోట్ల వ్యాపారం నడుస్తున్నట్టు తెలుస్తోంది.

ఒక్కో విద్యార్థి ఫీజు రూ.2 లక్షలకు పైనే..

నీట్, జెఇఇ మెయిన్స్, అడ్వాన్స్‌డ్ ప్రవేశ పరీక్షల కోచింగ్ సెంటర్ల యాజమాన్యాలు ఏడాదికి ఒక్కో విద్యార్థి వద్ద రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. ఆ సెంటర్లలో నిష్ణాతులైన బోధనా సిబ్బందిని నియమించడం లేదు. పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారిని అధ్యాపకులుగా నియమించి బోధన మమ అనిపిస్తున్నారు. అత్యధిక ర్యాంకులు కేరాఫ్ తమ సంస్థనే అని కొన్ని కోచింగ్ కేంద్రాల నిర్వాహకులు ప్రచారం చేస్తున్నప్పటికీ వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ర్యాంకుల మాట అటుంచితే, ఇంటర్ వార్షిక పరీక్షల్లో కూడా ఉత్తీర్ణత కాని విద్యార్థులు ఉన్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా అనధికారికంగా కొనసాగే కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు, పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు. కొన్ని వసతి గృహాల్లో సౌకర్యాలు అధ్వానంగా ఉన్నాయి. ఇరుకైన అద్దె భవనాల్లో వసతి గృహాలు కొనసాగుతున్నాయి. వెలుతురు, గాలి లేని గదుల్లో సామర్థ్యానికి మించి విద్యార్థులను ఉంచుతున్నారు. విద్యార్థులు స్నానం చేయాలన్నా, టాయిలెట్‌కు వెళ్లాలన్నా గంటల తరబడి వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొందని వాపోతున్నారు.

అధికారులపై చర్యలేవీ...?

నీట్, జెఇఇ మెయిన్స్, అడ్వాన్స్‌డ్ కోచింగ్ కేంద్రాల నిర్వాహకులు నగరంలో భవనాలు అద్దెకు తీసుకుని ఆకర్షణీయమైన కటౌట్స్‌తోపాటు, కరపత్రాలు, పోస్టర్లతోపాటు ప్రసార మాధ్యమాల ద్వారా నీట్, జెఇఇ మెయిన్స్, అడ్వాన్స్‌డ్ ప్రవేశ పరీక్షల్లో అత్యధిక ర్యాంకులు సాధించినట్టు ప్రచారం చేసుకుంటున్నారు. కొన్ని గుర్తింపులేని వివిధ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలతో ఒప్పందం చేసుకొని కోచింగ్ ఇస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇలాంటివి జిల్లా కేంద్రంలో పదికి పైగా కోచింగ్ కేంద్రాలు ఉన్నాయని సమాచారం. ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు కోచింగ్ సెంటర్ల తనిఖీలకు వెళ్లినప్పుడు అనేక అవకతవకలు వెలుగు చూస్తున్నాయి. అయినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదంటున్నారు. ఇప్పటికైనా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రాష్ట్రంలో 32 లక్షల ఇళ్ల స్థలాల పంపిణీ

హోం శాఖ మంత్రి వనిత

జయహో బిసి పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి

ప్రజాశక్తి-చాగల్లు

రాష్ట్రంలో 32 లక్షల మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి ఇళ్లు నిర్మింపజేస్తున్నట్టు హోమ్ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. ఆదివారం ఊనగట్ల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి మూడేళ్ల పాలనలో ప్రతి ఇంటికీ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతున్నాయని, నవరత్నాలు పేదలు అందరికి ఇళ్లు పథకంలో భాగంగా లబ్ధిదారులకు గ్రామాల్లో ఇంటి స్థలాలు ఇచ్చి, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు ఉపయోగించుకుని త్వరిత గతిన ఇళ్ల నిర్మాణం చేపట్టుకోవాలని మంత్రి లబ్ధిదారులకు సూచించారు. లబ్ధిదారులకు ఏమైనా ఇళ్ళు నిర్మించు కోవడానికి ఇబ్బందులు ఉంటే అధికారులకు తెలియజేయాలన్నారు. అనంతరం గడపగడపకు తిరిగి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ కుల మత రాజ కీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందు తున్నాయని తెలి పారు. లబ్ధి దారులు మూడేళ్లు అమలు చేసిన పథకాలు అభివృద్ధి గురించి ప్రజలకు వివరిం చారు. అమ్మ ఒడి, రుణమాఫీ, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన వంటి బృహత్తర పథకాలు పేదలకు అందే విధంగా చర్యలు తీసుకుం టున్నామని మంత్రి తెలిపారు. పేదవాడి ఇంటి కల నిరవేర్చే దిశగా, అర్హత ఉండి ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు చేసుకుంటే 90 రోజుల్లో ఇంటిస్థలం ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కొందరు మహిళలు గ్రామస్తులు జగనన్న ఇళ్లకు రోడ్లు విద్యుత్తు వాటర్ సదపాయం కల్పించాలని మంత్రి వనితను కోరారు సంబంధిత అధికారులు వెంటనే సమస్యను పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మట్టా వెంకట్రావు, సొసైటీ అధ్యక్షులు దొరయ్య, సుంకర రాయుడు, గుడపాటి శ్రీమన్నారాయణ, ఆత్కూరి గోపి, కంకటాల శ్రీను, జెడ్‌పి వైస్ ఛైర్‌పర్సన్, పోసిన శ్రీలేఖ, ఎఎంసి చైర్మన్ వల్లభని గంగాధర్, శ్రీనివాస్, ఎంపిడిఒ బి.రాంప్రసాద్ గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డిసెంబర్7న విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో వైసిపి ఆధ్వర్యంలో జరగనున్న 'జయహో బిసి మహాసభ' పోస్టర్‌ను మంత్రి వనిత ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కొవ్వూరు నుంచి బిసిలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమ కోసం కృషి చేసిన మహాత్మా జ్యోతి రావ్ పూలే వంటి మహనీయుల ఆశయాల సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని బిసిల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు.

తాళ్లపూడి క్రీడాకారునికి బంగారు పతకం

ప్రజాశక్తి-తాళ్లపూడి

బంగారు పతకం విజేత రవితేజ

నవంబర్ 27 నుంచి డిసెంబర్ 2 వరకు థాయిలాండ్‌లో నిర్వహించిన సౌత్ ఆసియన్ గేమ్స్ బ్యాడ్మింటన్ సింగిల్స్ విభాగం పోటీల్లో తాళ్లపూడి గ్రామానికి చెందిన అనసూరి రవితేజ విజయం సాధించి భారతదేశానికి బంగారు పతాకాన్ని తీసుకువచ్చారు. జనవరిలో జరగనున్న ఇండో దుబాయ్ సిరీస్ ఎంపికకు థాయిలాండ్ పోటీలు కీలకం కానున్న సమయంలో విజయం సాధించడం తనకి ఎంతో ఆనందంగా ఉందని రవితేజ అన్నారు. కోచ్ నాగులకొండ వీరభద్రం వద్ద శిక్షణ తీసుకుని తాళ్లపూడిలోని నక్కా చిట్టిబాబు ఇండోర్ స్టేడియం విద్యార్థి దేశానికి బంగారు పథకాన్ని సాధించడం పట్ల ఈ ప్రాంత నాయకులు ప్రజలు హర్షం ప్రకటిస్తున్నారు. మెగా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ తరపున రెండేళ్లుగా పోటీలలో పాల్గొంటున్నట్టు తెలిపారు.

మాజీ సర్పంచ్ వీరవేణి మృతి

ప్రజాశక్తి-కడియం

మండలంలోని మాధవ రాయుడుపాలెం మాజీ సర్పంచ్ బిళ్లకుర్తి వీరవేణి (60) ఆదివారం మరణించారు. ఆమె కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. ఆమెకు భర్త, వివాహిత కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. 2006లో పంచాయతీ బిసికి రిజర్వ్ అయినపుడు సీనియర్ టిడిపి నాయకులు అన్నందేవుల చంటి మద్దతుతో ఆమె సర్పంచ్‌గా గెలుపొందారు. గ్రామ సర్పంచ్ అన్నందేవుల చంటి భౌతిక కాయాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-రాజానగరం

మండలంలో దివాన్‌చెరువు శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలో సిబిఎస్‌సి రాష్ట్ర స్థాయి పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. దీనిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి సుమారు 740 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. దీనికి రిఫరీలుగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పీడీలు, జాతీయ స్థాయి ఖోఖో క్రీడాకారులు వ్యవహరించారు. క్రీడాకారులకు తగిన వసతులు కల్పించారు. దీంతో ఆహ్లాదంగా పోటీలు సాగాయి. దీనిలో శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల ప్రిన్సిపల్ ఎంవివిఎస్ మూర్తి, ఎఎస్ఎన్ మూర్తి, అకడమిక్ కో ఆర్డినేటర్ ఎం.విమల పాల్గొన్నారు.

పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

గానుగూడెంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి -సీతానగరం

కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

కోరుకొండ మండలం పశ్చిమ గానుగూడెంలో మాజీ ఎంఎల్‌ఎ పెందుర్తి వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటా తిరిగి పేరు, చిరునామా, ఫోన్ నంబర్ నమోదు చేశారు. అభివృద్ధి గూర్చి ప్రజలనుండి ప్రభుత్వంపై వెల్లువెత్తుతున్న అసంతృప్తి వివరాలను తెలుసుకున్నారు. గ్రామంలో దశాబ్దకాలంగా తాగునీటి కష్టాలు తీరలేదని, టిడిపి హయాంలో నిర్మించిన తాగునీటి ట్యాంకులు, ప్రస్తుత వైసిపి ప్రభుత్వం పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురాలేదని గ్రామస్తులు పెందుర్తి వెంకటేష్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం పెందుర్తి వెంకటేష్ మాట్లాడుతూ అధికారులకు సంబంధించిన భవనాలు తప్ప, ప్రజలకు సంబంధించిన అభివృద్ధి పనులేవీ చేయలేదన్నారు. రాత్రయితే ప్రజలు దొంగలు భయంతో వణికి పోతున్నారన్నారు. గ్రామంలో ఎక్కువగా దొంగతనాలు జరుగుతున్నాయని చెప్పారు. బాధితులకు న్యాయం జరగడం లేదన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులు గురించి ప్రజోపయోగ పనులైన రోడ్డు, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ మీరా షరీఫ్, రాజు, సుబ్బు, పుక్కాల శ్రీను పాల్గొన్నారు.

టిడిపి బలోపేతానికి కృషి : కుందుల

ప్రజాశక్తి-పెరవలి

సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

మండలంలోని అన్ని గ్రామాల్లో టిడిపిని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని పార్టీ సీనియర్ నాయకులు కుందుల వీర వెంకట సత్యనారాయణ చెప్పారు. తీపర్రులో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిడదవోలులో పార్టీ అధినేత చంద్రబాబు పర్యటను విజయవంతం చేసిన కార్యకర్తలు, అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో పార్టీ కార్యక్రమాలను బలోపేతం చేయడానికి తమ వంతు కృషి చేస్తానన్నారు. నిడదవోలు నియోజకవర్గం నుంచి టికెట్ కోసం దరఖాస్తు చేసినట్టు చెప్పారు. టికెట్టు ఎవరికిచ్చినా పార్టీ నిబంధనలకు కట్టుబడి పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకలపూడి వెంకటరత్నం, గారపాటి దామోదర రావు, సుంకవల్లి శ్రీధర్, అనపర్తి వెంకటనారాయణ (జయ), ఆమర్తి సురేష్ యాదవ్, మద్దుకూరి రాధా, భోగిరెడ్డి రామకృష్ణ పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

ఇది... ముంచే ప్రభుత్వం
ఏదీ... తేల్చదు..!!

సాయం చేస్తున్న సభ్యులు

వృద్ధురాలికి 'మానవత' సాయం

ప్రజాశక్తి-తాళ్లపూడి

ఆదుకోవడానికి ఎవరూ లేక ఒంటరిగా ఉంటూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వ్యక్తులకు ఆర్థిక సాయం అందించడంలో మానవత సంస్థ అన్నివేళలా అందుబాటులో ఉంటుందని మండల మానవత శాఖ అధ్యక్షులు జోడాల వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని తాడిపూడి గ్రామానికి చెందిన వృద్ధురాలు మామిడాల సత్యవతి ఆపరేషన్ చేయించుకుని లేవలేని స్థితిలో మంచంపై ఉంటూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకుని ఆమెకు ఆదివారం రూ.5 వేల సాయాన్ని అందజేశారు. దీంతోపాటు మానవతా రీజనల్ చైర్మన్ వి.చంద్రయ్య మరో 500 సభ్యులు మానవత సభ్యులు మాధవరపు రామ చంద్రరావు మరో రూ.500 ఆర్థిక సహాయాన్ని వద్దురాలికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షునితోపాటు చంద్రయ్య, రామచంద్రరావు, ఇసి మెంబర్ సనపల రాజశేఖర్, గంటా కృష్ణ, కొలుకుల వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు.

నిర్వాహకులతో మాట్లాడుతున్న బాబూరావు

ఇసుక దోపిడీతో నదీగర్భానికి తూట్లు

ప్రజాశక్తి - సీతానగరం

ఇసుక దోపిడీతో గోదావరి నదీగర్భానికి తూట్లు పొడుస్తున్నారని టిడిపి నాయకుడు బర్ల బాబూరావు ఆరోపించారు. ఆదివారం మునికూడలి ఇసుక ర్యాంపును ఆయన పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జెపి వెంచర్స్ సిబ్బందిని అనుమతి పత్రాలపై ప్రశ్నించగా చూపించలేదన్నారు. ప్రభుత్వం నుంచి అధికారికంగా 55 వేల టన్నులకు అనుమతులు పొంది 2022 ఫిబ్రవరి నెల నుండి జూన్ నెలాఖరు వరకు రెండు లక్షల 70 వేల టన్నుల ఇసుకను లారీల ద్వారా వివిధ నగరాలకు తరలించుకుని పోయారన్నారు. పది టైర్ల లారీల ద్వారా రెండు లక్షల 50 వేల టన్నుల ఇసుకను స్థానికంగా అమ్మారని చెప్పారు. మొత్తం 4 లక్షల 70 వేల టన్నులు ఇసుక అక్రమ వ్యాపారం జరిగిందన్నారు. పర్యావరణ అనుమతులకు మించి ప్రభుత్వ భూమిలో ఇసుక లేకపోయినా, పక్కన ఉన్న పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలు జరిపేశారని, ప్రభుత్వానికి పన్నులు రూపంలో వచ్చే ఆదాయానికి గండి కొట్టారని పేర్కొన్నారు. తక్షణం ఇసుక మాఫియాను అరెస్టు చేసి వారి నుంచి సొమ్ము రికవరీ చేయాలన్నారు. నదీ గర్భానికి తూట్లు పొడిచిన వారిపై ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఈ నెల 8వ తేదీ నుంచి ఇసుక ర్యాంపు వద్ద రిలే దీక్షలు చేస్తామని తెలిపారు.

అన్నదానంలో పాల్గొన్న ప్రజలు

ఘనంగా అన్నదానం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరం ముత్యాలమ్మ పేటలో భక్తాంజనేయస్వామి ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద నిర్వహించిన అన్నదానంలో మంచింశెట్టి వెంకటేశ్వరరావు, గుండెపల్లి రామ సత్యనారాయణ, ఆదిమూలం రాంబాబు, బద్ది రమణ, పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

సేవ చేసేందుకే రాజకీయాల్లోకి...

ప్రజాశక్తి-రాజానగరం

డబ్బులకు, పదవులకు ఆశపడి రాజకీయాల్లోకి రాలేదని పేద ప్రజలకు సేవ చేయడానికి వచ్చుమని జనసేన ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి అన్నారు. మండలంలో హౌసింగ్ బోర్డు కాలనీలో జనసేన పార్టీ కార్యాలయాన్ని బత్తుల బలరామకృష్ణతో కలిసి ఆదివారం ఆమె ప్రారంభించారు. తొలుత పార్టీ జండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ పేదల ప్రజలకు తన సొంత డబ్బులు ఇచ్చి ఆదుకుంటున్నామన్నారు. పేదలకు సాయం చేయాలన్న సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చినట్టు చెప్పారు. దీనిలో పార్టీ నాయకులు చిట్టిప్రోలు సత్తిరాజు, బక్కి ఆంజనేయులు, బొర్రా బాలు, నున్న కలికిమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కంబాల చెరువు పార్క్ అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

పనులను పరిశీలిస్తున్న ఎంపీ భరత్

నగరంలో కంబాల చెరువు, పార్కును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్టు రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్ రామ్ తెలిపారు. ఆదివారం సాయంత్రం కంబాల చెరువు పార్కును, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. వ్యర్థపదార్థాలు, నాచుపట్టిన నీటితో దుర్గంధం వెదజల్లుతుండటంతో పార్కు సందర్శకులకు, నగర ప్రజలకు, వాకింగ్ చేసేవారికి తీవ్ర అసౌకర్యంగా ఉంటోందని, ఈ సమస్యలను ఇటీవల పార్కు ప్రారంభోత్సవానికి వచ్చినప్పుడు ఎంపీ భరత్ దృష్టికి పలువురు తీసుకొచ్చారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఆదివారం ప్రత్యేకంగా పార్కు వాస్తవ పరిస్థితిని చూసేందుకు ఎంపీ భరత్ ఆకస్మికంగా వచ్చారు. పార్కు మధ్యలో ఉన్న నీటి కొలను పూర్తిగా నాచుపట్టి ఉండటాన్ని గుర్తించారు. వెంటనే మున్సిపల్ ఎస్ఇ, పబ్లిక్ హెల్త్ డిఇలతో ఫోన్‌లో మాట్లాడారు. నీటిని పూర్తిగా తోడించి, ఒక రెండు వారాల పాటు శుభ్రంగా ఎండబెట్టమని సూచించారు. సూపర్ పాస్ఫరస్, ముగ్గు, బ్లీచింగ్ పౌడర్ వేసి చెరువును ఎండబెడితే దుర్గంధం రాదని సంబంధిత అధికారులకు ఎంపీ భరత్ సూచించారు. చెరువులో వ్యర్థాలను పూర్తిగా తొలగించే ఏర్పాట్లు చేయమని అధికారులకు ఆదేశించారు. ఈ నెలాఖరు నాటికి కంబాల చెరువు, పార్కు పనులన్నీ పూర్తవ్వాలని అధికారులకు సూచించారు. ఈ పార్కులో వాక్ వే నిర్మించనున్నట్టు తెలిపారు. ప్రస్తుతం ఉన్న వాకింగ్ ట్రాక్ చుట్టూ గుబురుగా పేరుకుపోయిన మొక్కలు తొలగించి, ఆహ్లాదకరమైన మొక్కలు పెంచేందుకు చర్యలు తీసుకోబోతున్నట్టు ఎంపి భరత్ తెలిపారు.

'జయహో బిసి' విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-బిక్కవోలు

సమావేశంలో మాట్లాడుతున్న అప్పాజీ

వైసిపి ఈ నెల 7న విజయవాడలో నిర్వహించే జయహెూ బిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పలువురు పార్టీ నాయకులు పిలుపు ఇచ్చారు. పలువురు బిసి సంఘాల నేతలు స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా బిక్కవోలు మండల బిసి నాయకుడు రొంగల అప్పాజీ మాట్లాడుతూ వైసిపి అధికారం చేపట్టాక ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో బిసిల అభ్యున్నతికి పాటు పడుతోందన్నారు. బిసి సామాజిక వర్గాలకు అధికారంలో భాగస్వామ్య కల్పిస్తూ బిసి కులాలకు పెద్దపీట వేసినట్టు చెప్పారు. గత ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు, బిసిలను వెనుకబడిన తరగతులుగా, కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూసేవారని, సిఎం వైఎస్.జగన్మోహన్ రెడ్డి బిసిలను పార్టీకి వెన్నెముకగా గుర్తించి ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో బిసిలను మరింత సంఘటిత పరిచేందుకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెదపూడి ఎంపిపి కేతా తులసి శ్రీనివాస్, పార్టీ మండల కన్వీనర్ గుత్తుల వీర వెంకట సత్యనారాయణ, బండారు శివ, కేతా ఏసురత్నం, గొర్రె నాగు, నాలం శ్రీనివాస్, గొర్రెపూడి శ్రీను, బొడ్డు శ్రీనివాస్, గొర్రిపూడి దేవి, మేడిశెట్టి శ్రీను, అనుసూరి రాంబాబు, మేడిశెట్టి మస్తాన్, కొండేటి భీమేశ్వరస్వామి, తుమ్మ రాజేశ్వరి సత్తిబాబు, బండారు శ్రీనివాస్, వాసంశెట్టి కోటేశ్వరరావు, చిట్టూరి పుండరీవాసులు, కానూరి కృష్ణ, పెనుగొండ శ్రీను, బుద్దాల కన్నారావు పాల్గొన్నారు.

డ్రైయినేజీ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-గోకవరం

శంకుస్థాపన చేస్తున్న ఎంపిపి, జెడ్‌పిటిసి

మండల కేంద్రమైన గోకవరం హైస్కూల్ వీధిలో డ్రైనేజీలు లేకపోవడంతో స్థానికులు 40 ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. స్థానికులు ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి జగ్గంపేట ఎంఎల్‌ఎ జ్యోతుల చంటి బాబుకు విషయాన్ని వివరించారు. ఎంఎల్‌ఎ చంటిబాబు ఆదేశాల మేరకు ఎంపిపి నిధుల నుంచి రూ.4 లక్షలతో నూతన డ్రైనేజీ పనులకు ఆదివారం ఉదయం జెడ్‌పిటిసి దాసరి శ్రీరంగ రమేష్, ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు శంకుస్థాపన చేశారు. 40 ఏళ్ల నుంచి డ్రైనేజీ సమస్యలను ఎదుర్కొంటున్న స్థానికులు ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు ద్వారా పరిష్కారం అవుతున్నందుకు వారిని అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వరసాల ప్రసాద్, మాజీ ఎంపిటిసి పులపర్తి బుజ్జి కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాక్టర్ తిరగబడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-సీతానగరం

బొబ్బిల్లంక ఇసుక బట్టీలో ట్రాక్టర్ తిరగబడి వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. తూర్పు గోదావరి జిల్లా కడియం మండలం వేమగిరి గ్రామానికి చెందిన కొప్పిశెట్టి వీరవెంకట రమణ ఈశ వ్యాసుతో బొబ్బిల్లంక సుబ్బారావు పేటలో ఇసుక బట్టీకి వచ్చాడు. బట్టీ వద్ద బురదలో వ్యాను కూరుకు పోయింది. బట్టీలో మట్టితోక్కే ట్రాక్టర్ సహాయంతో వ్యాను లాగుతూ ట్రాక్టర్ తిరగబడి మృతి చెందాడు. పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. హెడ్ కానిస్టేబుల్ వీకుమార్ కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారని ఎసిఐ శుభ శేఖర్ తెలిపారు.

విద్యను అందించేందుకు సహకారం

ప్రజాశక్తి-రౌతులపూడి

యాదవ సామాజిక వర్గంలోని పిల్లలకు విద్యను అందించేందుకు తన వంతు సహకారం అందిస్తానని దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి చందక దారబాబు అన్నారు రౌతులపూడిలో ఆదివారం ఆ సామాజిక వర్గానికి చెందిన వారితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యాదవ యువత దారబాబును ఘనంగా సత్కరించారు.

పోస్టల్ ఇన్సూరెన్స్‌లో చేరాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రమాదవశాత్తూ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ సభ్యులందరూ పోస్టల్ ఇన్సూరెన్స్ పథకంలో సభ్యులుగా చేరాలని యూనియన్ గౌరవాధ్యక్షులు చింతల సత్యనారాయణ కోరారు. ఆదివారం స్థానిక యానుల సూర్యారావు భవనంలో సంఘ అధ్యక్షుడు తాడిశెట్టి గంగ అధ్యక్షతన జరిగిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పరిరక్షణ కోసం జరిగే అన్ని పోరాటాల్లో కార్మికులు భాగస్వాములు కావాలన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోరాటంలో ఎలక్ట్రికల్ వర్కర్స్ అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బి.నాగేసు, కె.దుర్గాప్రసాద్, ఎస్.శ్రీను, టి.వెంకటరావు, జె.వీరబ్బాయి, పి.జోగిబాబు, కె.బాపన్న తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో గృహాల ప్రారంభం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

నేలటూరులో నిర్మించిన జగనన్న కాలనీ గృహాలను ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తోట మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికీ సొంత ఇంటి కల నెరవేర్చిన ఘనత సిఎం జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. గ్రామంలో ఆర్‌బికెలు, సచివాలయాలు, హెల్త్ క్లినిక్‌లు, పాల డైరీలు, నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలల అభివృద్ధి వంటి పనులు జరుగుతున్నాయన్నారు. అర్హులైన వారికి పింఛన్లు అందిస్తూ సంక్షేమం, అభివృద్ధి పథకాలకు సమ ప్రాధాన్యం ఇస్తూ పాలన సాగిస్తున్న సిఎం జగన్‌కు ప్రతి ఒక్కరూ తమ సంపూర్ణ మద్దతు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మేడిశెట్టి సత్య వేణి దుర్గారావు, సర్పంచ్ కుక్కల వీరన్న, ఎంపిటిసి సభ్యురాలు రుద్రాక్షుల వీర గౌరీ కుమారి, వల్లి వీర్రాజు, చుండ్రు చిట్టి బాబు, పుట్టా కృష్ణబాబు, మండపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పి.సూర దుర్గా రాణి, విప్ పలివెల మధు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తత అవసరం

వ్యవసాయ, వాణిజ్య అధికారి నాగేశ్వరరావు



ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

రైతుల అవసరాల దృష్ట్యా వ్యవసాయ మార్కెట్ కమిటీలను అభివృద్ధి చేసేందుకు మరిన్ని ప్రణాళికలతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ అధికారి కె.నాగేశ్వరరావు తెలిపారు. ఈ ఫామ్ మార్కెటింగ్ కార్యక్రమం అమలు జరుగుతోందని, ఇప్పటి వరకు 74.31 లక్షల విలువైన 163 ట్రేడ్ల జరిగాయన్నారు. కమిటీలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఖరీఫ్ నిధులను మంజూరు చేసిందన్నారు. రూ.3వేల కోట్లతో కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూర్చిందన్నారు. రైతులకు మద్దతు ధర లేనప్పుడు ఈ నిధుల ద్వారా మద్దతు ధర కల్పిస్తున్నారు. త్వరలో రైతులకు ఉపయోగపడేలా బహుళార్థ ప్రయోజనాలు కల్పించనుంది. జిల్లాలో మల్టీ పర్పస్ స్పెషలిటీ సెంటర్ ఏర్పాటులో భాగంగా మొదటి దశలో 31 గోదాములు, రెండో దశలో 56 గోదాములను నిర్మించనున్నారని తెలిపారు.

జిల్లాలో ఎన్ని మార్కెట్ కమిటీలు ఉన్నాయి.?

జిల్లాలో 9 మార్కెట్ కమిటీలు ఉన్నాయి. కాకినాడ అర్బన్, కరప, కాకినాడ రూరల్, పిఠాపురం, తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట, సామర్లకోట పెద్దాపురం ప్రాంతాల్లో ఉన్నాయి. గతంలో కొన్ని మార్కెట్ కమిటీలు రెండేసి నియోజకవర్గాల్లో ఉండేవి. పాలనా పరంగా ఇబ్బందులు తలెత్తేవి. ఇప్పుడు ఒక్కో నియోజకవర్గానికి ఒక మార్కెట్ కమిటీ ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. పాలక వర్గాల సమక్షంలో ప్రతి నెలా ధరల స్థిరీకరణపై సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాం.

జిల్లాలో రైతుబజార్ల నిర్వహణ ఎలా ఉంది.?

జిల్లాలో 3 రైతుబజార్లు నిర్వహణలో ఉన్నాయి. మరో 9 కొత్తగా రైతు బజార్లు నిర్మాణానికి అనుమతి వచ్చి ఉన్నవి అందులో ప్రస్తుతం 3 అనగా రాజీవ్ గృహ కల్ప, తూరంగి, కరప రైతు బజార్లు నిర్మాణ దశలో ఉన్నవి. మిగిలిన ఎటిమోగా, రమణయ్య పేట, జగ్గంపేట, కిర్లంపూడి, ఏలేశ్వరం రైతు బజార్లు 6 టెండర్ల దశలో ఉన్నాయి.

రైతుబజార్ల ఆధునికీకరణ జరుగుతుందా.?

ఇప్పటికే రైతు బజార్లను అన్ని విధాలా అభివృద్ధి చేశాం. ప్రభుత్వం త్వరలో కేటాయించనున్న నిధులతో ఆయా బజార్లను ఆధునికీకరిస్తాం. కొన్ని రైతుబజారుల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. నిత్యం వినియోగదారులతో రద్దీగా ఉండే ఈ రైతు బజూరులో పర్సులు, సెల్‌ఫోన్లు చోరీ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు రైతుబజార్లలో సిసి కెమెరాల ఏర్పాటు చేస్తే భద్రత ఉంటుంది. అలాగే కాకినాడ నగరపాలక సంస్థలో రెండు మొబైల్ రైతు బజార్లను ఏర్పాటు చేసాం. జిల్లాలో ఆయిల్ ధర అధికముగా ఉన్న సమయంలో మార్కెటింగ్ శాఖ ద్వారా విజయా బ్రాండ్ ఆయిల్ 1824 లీటర్ల ఆయిల్ ను జిల్లాలోని రైతు బజార్ల ద్వారా తక్కువ ధరకు వినియోగదారులకు అందుబాటులో ఉంచాము.

జిల్లాలో ఎన్ని గోదాములు ఏర్పాటు చేశారు.?

ప్రస్తుతం జిల్లాలో 16 గోదాములు ఉన్నాయి. ఇవి 15,055 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగి ఉన్నాయి. ప్రస్తుతం 7 గోదాములు నిండి ఉన్నాయి. కేంద్రం పథకమైన అగ్రికల్చర్ మార్కెటింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ద్వారా జిల్లాలో పలు సంతలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

మార్కెట్ సెస్, చెక్ పోస్టుల ద్వారా వసూళ్లు ఏ మేరకు వస్తున్నాయి.?

జిల్లాలో మార్కెట్ సెస్ రూ.30.11 కోట్లు లక్ష్యం కాగా ఇప్పటివరకు రూ.17.88 కోట్లు వసూలైంది. 16 చెక్ పోస్టుల ద్వారా వసూళ్లు జరుగుతున్నాయి.

మార్కెటింగ్ శాఖలో ఖాళీలు ఎన్ని ఉన్నాయి.?

జిల్లావ్యాప్తంగా 77 మందికి గానూ 22 మంది మాత్రమే పని చేస్తున్నారు. అవుట్ సోర్సింగ్ పద్ధతిలో 75 మంది వరకూ పని చేస్తున్నారు. జూనియర్ మార్కెట్ సూపర్ వైజర్లు నుంచి మార్కెట్ కమిటీ కార్యదర్శి వరకూ ఖాళీలు ఉన్నాయి.

మార్కెట్ కమిటీలకు నూతన పాలక వర్గాలు పెండింగులో ఉన్నాయా.?

జిల్లాలో ప్రత్తిపాడు, సామర్లకోట, పిఠాపురం మార్కెట్ కమిటీల పాలక వర్గాలను నియమించాల్సి ఉంది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చైర్మన్ సహా పాలక వర్గాల సభ్యులకు రిజర్వేషన్లు కల్పించింది.

ప్రజాశక్తి విలేకరికి బెదిరింపులపై సిపిఎం ఖండన

ప్రజాశక్తి-అమలాపురం

హోటళ్లలో నిబంధనలు అమలు కాకపోవడంపై కథనం రాసిన ప్రజాశక్తి విలేకరిని చంపేస్తామంటూ బెదిరింపులకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు అన్నారు. ఈ కథనం రాసిన నేపథ్యంలో అమలాపురం పట్టణంలో గణపతి హోటల్ యాజమన్యాం నుంచి మాట్లాడుతున్నామంటూ అమలాపురం ప్రజాశక్తి జిల్లా కేంద్ర విలేకరి ఎ.సురేష్‌కు ఫోన్ కాల్స్ చేశారు. 'నిన్ను చంపేస్తా.. నీవు విలేకరిగా ఎలా పని చేస్తావో చూస్తా..' అంటూ బెదిరించారని ఆయన తెలిపారు. అసభ్య పదజాలతో దూషించారని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజాశక్తి విలేకరి ఎ.సురేష్, విలేకరులు ఎన్.దుర్గారావు, పి.బాలఆనందకుమార్, సిబ్బంది, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అయితాబత్తుల ఈశ్వరరావు, వాకపల్లి హరీష్ తదితరులు అమలాపురం టౌన్ సిఐకు ఫిర్యాదు చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆడుతున్న హోటళ్ల నిర్వాహకులపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

'వైసిపి బలోపేతానికి మరిన్ని చర్యలు'

ప్రజాశక్తి - ఏలేశ్వరం

వైసిపిని మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు ప్రతిపాడు ఎంఎల్‌ఎ పర్వత శ్రీపూర్ణచంద్రప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆయన నియోజకవర్గంలో నాలుగు మండలాలకు కన్వీనర్లను నియమించారు. ఏలేశ్వరం కన్వీనర్‌గా లింగంపర్తికి చెందిన అడప పార్థసారథి, ప్రత్తిపాడుకు బెహరా దొరబాబు, రౌతులపూడికి జిగిరెడ్డి శ్రీను, శంఖవరానికి నరాల శ్రీనివాసులను నియమించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికీ చేరేలా చూడాలన్నారు.

నేరాలు ఘోరాలు

దుకాణాన్ని పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

పాలంగిలో చోరీ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని పాలంగి గ్రామంలో ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న కనకదుర్గ ట్రేడర్స్ సిమెంట్ షాపులో శనివారం అర్ధరాత్రి చోరీ చోటు చేసుకుంది. ఈ సంఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముళ్ళపూడి దుర్గానాథ్, ఎస్.వెంకటేశ్వరరావులు జాయింట్‌గా సిమెంట్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఇటీవల వారిద్దరూ కలిసి ఒక స్థలం కొనుగోలు చేశారు. దాని నిమిత్తం సుమారు రూ.38 లక్షల 50 వేలు చెల్లించేందుకు సమకూర్చుకున్నారు. ఆదివారం బ్యాంకులు సెలవు కారణంగా ఆ సొమ్మును దుకాణంలో ఉంచారు. ఆదివారం ఉదయం దుకాణం తెరిచే సమయానికి దుకాణానికి ఉన్న షట్టర్‌పై ఉన్న ఖాళీ ప్రదేశం నుండి లోనికి చొరబడి, దొంగలు చోరీకి పాల్పడినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. సిసి టివి ఫుటేజ్‌తో పాటు, క్లూస్ టీం లను రప్పించి దర్యాప్తు చేపట్టనున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో ఎఎస్‌పి వెంకటేశ్వర్లు, డిఎస్‌పి బిఎస్‌ఎన్ వర్మ, ఇన్‌ఛార్జి ఎస్‌ఐ పేరూరి నాగరాజు, ఉండ్రాజవరం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరు నమోదుకు ప్రత్యేక కార్యక్రమం

ప్రజాశక్తి -దేవరపల్లి, తాళ్లపూడి, సామర్లకోట రూరల్

తహశల్దారు ఎం.రామకృష్ణ ఆదేశాల మేరకు మండలంలో ఆదివారం పలుచోట్ల ఓటర్ల నమోదు కార్యక్రమం చేపట్టారు. దేవరపల్లి మండలం యర్నగూడెంలో జెడ్‌పి పాఠశాలలో నూతన ఓటరు నమోదు కార్యక్రమం, ఓటరు కార్డుతో ఆధార్ కార్డు అనుసంధాన ప్రక్రియ చేసినట్లు విఆర్‌ఒ ఎం.భీమశంకరం తెలిపారు. దేవరపల్లిలోని ఎంపిపి స్కూల్లో ఏర్పాటుచేసిన ఎస్ఎస్ఆర్ 2023 స్పెషల్ క్యాంపైన్‌లో భాగంగా కొత్తగా ఓటు నమోదు చేసుకోవడానికి వచ్చిన వారికి ఓటు నమోదు చేసి దరఖాస్తు అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాంపెయిన్ ద్వారా యువత ఎక్కువగా తమ ఓటు హక్కు కోసం నమోదు చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. తాళ్లపూడి మండలంలో రెండు రోజులపాటు నిర్వహించిన ఓటర్ల నమోదు కార్యక్రమంలో 199 మంది కొత్త ఓటర్లుగా నమోదు చేయించుకోగా, మార్పుల కోసం 18 మంది దరఖాస్తు చేసుకున్నారని తహశీల్దారు, ఎన్నికల అధికారి టి.రాధిక తెలిపారు. ఆదివారం జరిగిన ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని తహశీల్దారు పరిశీలించారు. ఇంకా ఎవరైనా నమోదు చేయించుకోవాలనుకుంటే సంబంధిత బిఎల్ఒ వద్ద చేయించుకోవచ్చని రాధిక తెలిపారు. ఆధార్ అనుసంధానం 83 శాతం పూర్తయిందని, మిగిలినవారు బిఎల్ఒల వద్ద, లేదా మొబైల్ ద్వారా కానీ చేసుకోవచ్చని తహశీల్దారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు జోడాల వెంకటేశ్వరరావు, క్రాంతి రేఖ, అహ్మద్ మధు తదితరులు ఉన్నారు.

ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని పెద్దాపురం ఆర్‌డిఒ జె.సీతారామారావు సిబ్బందిని ఆదేశించారు. ఆదివారం పెదబ్రహ్మదేవం, జి.మేడపాడు, వేట్లపాలెం పంచాయతీల వద్ద నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. రెవెన్యూ, గ్రామ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఓటర్ల జాబితా సవరణ, మరణించిన ఓటర్ల తొలగింపు, ఓటరు ఆధార్ అనుసంధానం చేయాలన్నారు. ఆయన వెంట ఇఒపిఆర్‌డి హిమామహేశ్వరి, ఎంపిడిఒ కార్యాలయం ఎఒ వి.వీరసాయిబాబు, డిప్యూటీ తహశీల్దార్ ఆర్.శ్రీనివాసు, బిఎల్‌ఒలు సిబ్బంది తదితరులు ఉన్నారు.

మంత్రి విశ్వరూప్‌ను కలిసిన 'జిన్నూరి'

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు సభ్యునిగా నియమితులైన నంగవరం సర్పంచ్ జిన్నూరి వెంకటేశ్వరరావు ఆదివారం రవాణా శాఖ మంత్రి విశ్వరూప్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. పదవి ద్వారా రైతు ప్రయోజనాలను కాపాడాలని జిన్నూరికి మంత్రి విశ్వరూప్ సూచించారు. మంత్రిని కలిసిన వారిలో మాజీ సర్పంచ్ శీలం సూరిబాబు,వైసిపి నాయకులు జంపన బాపిరాజు, రాయపురెడ్డి నాగు తదితరులు ఉన్నారు. వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్శిటీ బోర్డ్ సభ్యునిగా నియమితులైన నంగవరం సర్పంచ్, వైసిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షు డు జిన్నూరి వెంకటేశ్వరరావును ఆదివారం సన్నవిల్లి గ్రామస్తులు సత్కరిం చారు. రైతుల సంక్షేమానికి జిన్నూరి కృషి చేయాలని కోరారు. జిన్నూరిని సత్కరించిన వారిలో ఎంపిటిసి సభ్యురాలు వంగా గిరిజా కుమారి, మాజీ సర్పంచ్ తొత్తరమూడి బాబు లు, నక్కా చిన్న, గనిశెట్టి గురువు, ఏసు, సుబ్బారావు, చిక్కం భీముడు, మొసలి రమణ, దుర్గారావు, పోతుల ప్రవీణ్, ప్రసాద్, ఇళ్ల కృష్ణ, యాళ్ల చిన్న,డి.సత్యనారాయణ తదితరులు ఉన్నారు

20 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

అధికారులు స్వాధీనం చేసుకున్న పిడిఎస్ బియ్యం

ఒక వాహనంలో అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని ఆదివారం అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఇవి.. బోలెరో వాహనంలో పిడిఎస్ బియ్యం తరలిస్తున్నారని సమాచారంతో విజిలెన్స్, రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు రాజానగరంలో ఆ వాహనాన్ని అదుపులోకి తీసుకొని తనిఖీ చేశారు. ఈ తనిఖీలో సుమారు 20 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. బియ్యాన్ని రంగంపేట మండలం ఈలకొలను నుంచి కోరుకొండ మండలానికి బిల్లులు లేకుండా రవాణా చేస్తున్నారు. బియ్యాన్ని సీజ్‌చేసి 6-ఎ కింద కేసు నమోదు చేశారు. బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తున్న వ్యాన్ డ్రైవరు, యజమాని, సంబంధిత వ్యక్తుల పై క్రిమినల్ కేసు నమోదు కొరకు రాజానగరం పోలీసు స్టేషన్ కు సిఫారసు చేశారు. తనిఖీల్లో కార్యాలయ ఇన్‌స్పెక్టర్ సత్యకిషోర్, జియాలజిస్ట్ లక్ష్మీనారాయణ, కానిస్టేబుల్ లోవరాజు, ంవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు పాల్గొన్నారు.

జొన్నాడ సొసైటీ ఛైర్మన్‌కు పితృ వియోగం

ప్రజాశక్తి - ఆలమూరు

జొన్నాడ పిఎసిఎస్ త్రీ మెన్ కమిటీ చైర్మన్ తాడి మెహర్ ఆదిత్యారెడ్డికి పితృవియోగం కలిగింది. ఆదిత్య తండ్రి తాడి జగన్మోహన్ రెడ్డి(67) ఉత్తమ రైతుగా పేరొంది పలువురుకి ఆదర్శంగా నిలిచారు. ఇటీవల పొలం నుంచి ఇంటికి తిరిగి వస్తూ జొన్నాడ సెంటర్ వద్ద రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి తుది శ్వాస విడిచారు. దీంతో ఆయన మృతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆదివారం ఆదిత్యను కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. స్థానిక సర్పంచ్ కట్టా శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ ద్వారంపూడి నాగేంద్ర సత్యనారాయణ రెడ్డి (దొరబాబు), ఉప సర్పంచ్ నాంద్ర నాగమోహన రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 94432
కాకినాడ, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99189

ఖాతా నుంచి సొమ్ము చోరీ

ప్రజాశక్తి -కాట్రేనికోన

స్థానిక బత్తిన సుబ్బారావు కాలనీకి చెందిన బొక్క శ్రీనివాసరావు కు చెందిన ఎస్‌బిఐ ఖాతా నుంచి గూగుల్ పే ద్వారా నవంబర్ 23న రూ.24,876లు చోరీ అయ్యాయి. వివరాలు ఇవి.. శ్రీనివాసరావు ఇంటి వద్ద గుత్తుల సూరిబాబుకు ఎవరో గుర్తు తెలియని వ్యక్తి అమరావతి నుంచి కాల్ చేస్తున్నాను.. మీ భార్యకు డ్వాక్రా సొమ్ము మంజూరు అయింది. ఫోన్ పే లేదా గూగుల్ పే నెంబర్ చెబితే సొమ్ము జమ చేస్తామని చెప్పాడు. అయితే ఇది నిజమని నమ్మిన సూరిబాబుకు గూగుల్ పే లేకపోవడంతో శ్రీనివాసరావు వద్దకు వచ్చి నీ నెంబర్ ఇవ్వమని కోరితే అవతలి వ్యక్తికి ఫోన్ చేసి నెంబర్ ఇచ్చాడు. ఒటిపి కూడా అవతలి వ్యక్తికి శ్రీనివాసరావు చెప్పడంతో రెండు దఫాలుగా రూ.18,657, రూ.6,219 చొప్పున సొమ్ము టైటాన్ కంపెనీ లిమిటెడ్ కు గూగుల్ పే యాప్ ద్వారా వెళ్లిపోవడంతో అవాక్కయ్యాడు. సొమ్ము తన అకౌంట్లో జామ అవుతుందనుకుంటే మొత్తం సొమ్ము ఖాళీ అయిపోయిందని శ్రీనివాసరావు వాపోతున్నాడు. దీనిపై సైబర్ క్రైమ్, ఎస్‌బిఐ బ్యాంకు అధికారులకు టోల్ ఫ్రీ నెంబర్లకు ఫిర్యాదు చేశానని, అకౌంట్ ఏటీఎం కార్డును బ్లాక్ చేయించానని బాధితుడు శ్రీనివాస రావుతెలిపాడు.

పురుగు మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి -గండేపల్లి

పురుగుల మందు తాగిన వ్యక్తి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందు మృతి చెందాడు. గండేపల్లి పోలీసులు తెలిపారు వివరాలివి.. జగ్గంపేట మండలం కట్రావులపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసరావుకు 6 నెలల క్రితం ప్రమాదంలో కాలు విరిగిపోయింది. ఈ కారణంగా వ్యాపారంలో నష్టపోయినట్లు, దీంతో అతని మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాడు. అతను జెడ్.రాగంపేట పుష్కర కాలువ వద్ద, పురుగుమందు తాగాడు. చికిత్స నిమిత్తం అతనిని జగ్గంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం కాకినాడ ప్రభుత్వా సుపత్రిలో మరణిం చాడు. శ్రీనివాసరావు మృతిపై తండ్రి జగన్నాథరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గండేపల్లి పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేశారు.

మతి స్థిమితం లేని వ్యక్తి అదృశ్యం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

పాలంగికి చెందిన కొడాలి నవీన్(22) మానసిక పరిస్థితి సరిగా లేక గత నెల 30న ఇంటి నుంచి అదృశ్యమయ్యాడు. అతను పచ్చ రంగు చొక్కా ధరించినట్లు పోలీసులు తెలిపారు. ఆ వ్యక్తి గురించి ఏదైనా సమాచారం తెలిసిన ఉండ్రాజవరం పోలీస్ స్టేషన్ 08819 234433, ఎస్ఐ ఫోన్ 94407 96643కు తెలియ చేయాలని కోరారు.

పోలీసులుస్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు

మద్యం సీసాల స్వాధీనం

ప్రజాశక్తి -కాట్రేనికోన

పల్లంకు బోటు ద్వారా తరలిస్తున్న యానాం మద్యాన్ని కాట్రేనికోన పోలీసులు ఆదివారం స్వాధీనం చేసు కున్నారు. ఈ సంఘటనలో బోటుతో పాటు, 1,584 క్వార్టర్ బాటిల్స్, ఐదుగురు వ్యక్తులను, 3 సెల్ ఫోన్లు పోలీసులు స్వాధీన పరచుకున్నారు. మద్యం తరలి స్తున్న బోటుని పోలీస్‌స్టేషన్‌కు తరలిం చారు. పల్లంకు చెందిన పాలెపు పెద ధర్మారావు, ఒలేటి కాసులు, మల్లాడి వెంక ట్రావు, పాలెపు దశరథుడు, తాళ్ళరేవుకు చెం దిన క్రరి వీరబాబులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ టి.శ్రీనివాస్ తెలిపారు. మద్యం విలువ రూ.2.5 లక్షలు ఉంటుందని అంచనా.



కలవచర్లలో పరిశీలిస్తున్న తహశీల్దార్ లక్ష్మీపతి

ఓటు నమోదు ప్రక్రియ పరిశీలన

ప్రజాశక్తి - ఆలమూరు

కలవచర్లలో జరుగుతున్న ఓటరు నమోదు ప్రక్రియను తహశీల్దార్ జి.లక్ష్మీపతి ఆదివారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు నమోదు ప్రక్రియ వేగవంతం కావాలని అన్నారు. ఫారమ్-6 ద్వారా నూతన ఓటు నమోదు చేస్తు న్నారని వినియోగిం చుకోవాలన్నారు. 2023 జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ అర్హులు అన్నారు. అలాగే ఇతర గ్రామాల్లో జరుగుతున్న ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రామాయమ్మ, జూనియర్ అసిస్టెంట్ దుర్గాప్రసాద్, విఆర్వో టి.అబ్బులు, ఎలక్షన్ ఆపరేటర్ మల్లేశ్వరరావు, ఆయా గ్రామాల బిఎల్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగ అవకాశం

వి.ఐ కంపెనీలో P/F టైం వర్క్ చేయుటకు ఇంటర్, డిగ్రీ, ఎం.బి.ఎ, బి.టెక్, అభ్యర్థులు, గృహిణులు 50 మంది కావలెను. P/T 10K, F/T 20K ఆదాయం. వర్క్ ఫ్రమ్ హోం.

సంప్రదించగలరు
90143 16226

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్ :
- ఫస్ట్‌ఫ్లోర్, ద్వారకా కాంప్లెక్స్, బస్టాప్ ఎదురు, రావులపాలెం
- ఫస్ట్‌ఫ్లోర్, హనుమాన్ కాంప్లెక్స్, కెంఎఫ్ మెయిన్‌రోడ్డు, అమలాపురం

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 27.12.2022 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 611.95 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుచున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారిందరికీ మా వేలం నోటీసులు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంకట తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
Cell : 8008812798

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 68/2020

Between:
తాడి నాగిరెడ్డి -వాది
మరియు
సత్తి సోమిరెడ్డి -ప్రతివాది

To:
సత్తి సోమిరెడ్డి, S/o. సత్యనారాయణరెడ్డి, డోర్ నెం. 3-97, కొమరిపాలెం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా, పిన్: 533346, అనపర్తి JCJC లిమిట్స్.

పై నెంబరు దావా గ్రంథమునకుగాను ప్రతివాది హాజరు నిమిత్తము మీకు ఎన్నిసార్లు కోర్టు సమన్సు/ నోటీసులు పంపినను మీరు ఉద్దేశ్యం పూర్వకముగా సదరు కోర్టు సమన్సు/ నోటీసులను త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 16-12-2022 **ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయముగా గానీ, లేదా మీ తరపు అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీ పైన తెలిపిన శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకోవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు అనుసరించి మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది)

కోనాల శ్రీధర్‌రెడ్డి, అడ్వకేట్
అనపర్తి, సెల్: 9949863839

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 64/2021

Between:
నల్లమిల్లి సుబ్బలక్ష్మి -వాది
మరియు
సత్తి సోమిరెడ్డి -ప్రతివాది

To:
సత్తి సోమిరెడ్డి, S/o. సత్యనారాయణరెడ్డి, డోర్ నెం. 3-97, కొమరిపాలెం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు లిమిట్స్.

పై నెంబరు దావా గ్రంథమునకుగాను ప్రతివాది హాజరు నిమిత్తము మీకు ఎన్నిసార్లు కోర్టు సమన్సు/ నోటీసులు పంపినను మీరు ఉద్దేశ్యం పూర్వకముగా సదరు కోర్టు సమన్సు/ నోటీసులను త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 30-12-2022 **ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయముగా గానీ, లేదా మీ తరపు అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీ పైన తెలిపిన శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకోవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు అనుసరించి మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది)

టి.వి.వి.రమణమూర్తి, అడ్వకేట్
దుప్పలపూడి, సెల్: 9652736367

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 89/2020

Between:
సత్తి సత్తిరెడ్డి -వాది
మరియు
సత్తి సోమిరెడ్డి -ప్రతివాది

To:
సత్తి సోమిరెడ్డి, S/o. సత్యనారాయణరెడ్డి, డోర్ నెం. 3-97, కొమరిపాలెం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా, పిన్: 533346, అనపర్తి JCJC లిమిట్స్.

పై నెంబరు దావా గ్రంథమునకుగాను ప్రతివాది హాజరు నిమిత్తము మీకు ఎన్నిసార్లు కోర్టు సమన్సు/ నోటీసులు పంపినను మీరు ఉద్దేశ్యం పూర్వకముగా సదరు కోర్టు సమన్సు/ నోటీసులను త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 16-12-2022 **ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయముగా గానీ, లేదా మీ తరపు అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీ పైన తెలిపిన శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకోవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు అనుసరించి మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది)

కోనాల శ్రీధర్‌రెడ్డి, అడ్వకేట్
అనపర్తి, సెల్: 9949863839

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 185/2020

Between:
కర్రి బుచ్చిరెడ్డి -వాది
మరియు
యాసరపు లక్ష్మి -ప్రతివాది

To:
యాసరపు లక్ష్మి, W/o. చింతారావు, డోర్ నెం. 1-404/2, శేషాద్రి నగర్, రాయుడుపాలెం, కాకినాడ అర్బన్ మండలం, తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ JCJC లిమిట్స్.

పై నెంబరు దావా గ్రంథమునకుగాను ప్రతివాది హాజరు నిమిత్తము మీకు ఎన్నిసార్లు కోర్టు సమన్సు/ నోటీసులు పంపినను మీరు ఉద్దేశ్యం పూర్వకముగా సదరు కోర్టు సమన్సు/ నోటీసులను త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 16-12-2022 **ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయముగా గానీ, లేదా మీ తరపు అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీ పైన తెలిపిన శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకోవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు అనుసరించి మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది)

టి.వి.వి.రమణమూర్తి, అడ్వకేట్
దుప్పలపూడి, సెల్: 9652736367

వేలం ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి సముఖమునకు
E.P.No. 113/2009 in
గాజువాక SCJ O.S.No. 34/2004

డి. హెచ్. ఆర్: జోగా సూర్య కుమారి
జె.డి. ఆర్: మనుకొండ సుబ్బారావు (డైడ్) వగైరాలు

పై నెంబరు డిక్రీ బాకీకి ఒకటవ జె.డి.ఆర్. తాలూకు ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని పై కోర్టు వారి ఎదుట ది.22-12-2022వ తేదీ **ఉదయం గం॥ 10:30 ని॥ల లగాయితు వేలం కాబడును.** కావలసిన వారు పాడుకోవచ్చును. మిగతా వివరములు పై కోర్టు వారి నజారత్ ఆఫీసు నందు తెలియజేయబడును.

షెడ్యూలు

ప్రస్తుతం కాకినాడ జిల్లా గతంలో తూర్పు గోదావరి జిల్లా, పెద్దాపురం సబ్ రిజిస్టర్, పెద్దాపురం మున్సిపాలిటీ, పెద్దాపురం టౌన్ వార్డు నెం.16, ఓల్డ్ అసెస్మెంటు నెం.2510, న్యూ అసెస్మెంటు నెం.6456, ఓల్డ్ డో.నెం. 16-13-13, న్యూ డో.నెం. 16-13-15, బంగాలా పెంకుటి ఇల్లు స్థలం 210 చ॥గ॥లు లేక 185.62 చ॥మీ॥లు సమస్త ఈస్మెంట్ హక్కులతో గల ఆస్తికి హద్దులు, కొలతలు:
తూర్పు: 36 అడుగులు గుడాల నాగరత్నం మరియు నాగరాజు గార్ల స్థలం.
దక్షిణం: 52 1/2 అడుగులు దా॥ఖరీం సాహెబ్ గారి గోడ.
పడమర: 36 అడుగులు రాజవీధి కొంత రామాలయం స్థలం కొంత.
ఉత్తరం: 52 1/2 అడుగులు రాజవీధి.
డి.హెచ్.ఆర్ కిమ్మత్తు : రూ.2,00,000/-
అమీనా కిమ్మత్తు : రూ.3,00,000/-

చావలి కృష్ణారావు,
అడ్వకేట్, డో.నెం.9-1-32,
ప్లీడర్ల వీధి, పెద్దాపురం.

నోటీసు
మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No. 15/2020 in
O.S.No. 270/2017

Between:
Mallidi Buli Venkata Reddy, S/o. Chanti Reddy, age 45 Years, Business and Cultivation, R/o. D.No. 9-199/11, Behind TTD Kalyana mandapam, Anaparthi, Anaparthi Mandal, Anaparthi JCJC, E.G.Dt. ...D.H.R
AND
1) Smt. Kone Chandrakala, W/o. Late Srinivas, age 38 Years, House Wife, R/o. D.No. 14-1-56/1, Surya Nagar, Ramachandrapuram, Town and Mandal, E.G.Dt., RCPM PJCJ
2) Kone Gayathri, D/o. Late Srinivas, age 12 Years, Student, R/o. D.No. 14-1-56/1, Surya Nagar, Ramachandrapuram, Town and Mandal, E.G.Dt., RCPM PJCJ
3) Kone Pavani, D/o. Late Srinivas, age 9 Years, Student, R/o. D.No. 14-1-56/1, Surya Nagar, Ramachandrapuram, Town and Mandal, E.G.Dt., RCPM PJCJ (2nd and 3rd JDRS being minor reptd., by her mother natural guardian 1st defendant Kone Chandra Kala)
4) Kone Krishna Veni, W/o. Veerraghavulu, age 60 Years, Nill, R/o. D.No. 14-1-56/1, Surya Nagar, Ramachandrapuram, Town and Mandal, E.G.Dt., RCPM PJCJ ...J.D.R's

పై నెంబరు గల ఇ.పి. గ్రంథములో డిక్రీ హోల్డర్ ఐన వారు డిక్రీ అమలు నిమిత్తం పై ఇ.పి. గ్రంథము దాఖలు చేసినారు. సదరు ఇ.పి. గ్రంథములో 1,2,3 జె.డి.ఆర్.లు అయిన మీ యొక్క హాజరు కొరకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిమార్లు నోటీసులను పంపిననూ మీరు అందుకొనక కాలయాపన చేయుచున్నారు. కాబట్టి పై ఇ.పి. గ్రంథములో మీ యొక్క హాజరు నిమిత్తం ది.19-12-2022 సం॥రం తేదీ నాటికి శ్రీ కోర్టు వారు వాయిదా వేయడమైనది. సదరు తేదీన మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని శ్రీ పై కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10:30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలుపుకొనవలెను. అట్లు హాజరు కాని పక్షములో పై ఇ.పి. గ్రంథములో శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించుదురు.

వాయిదా తేది: 19-12-2022
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రామచంద్రపురం, 03-12-22.
వి.వి.ఎస్.ఎన్.మూర్తి
అడ్వకేట్, రామచంద్రపురం.